


# కరపత్రం

SINCE 2014

ఆదివారం అక్టోబరు 12 2025 | సంపుటి :2 సంచిక : 9 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



2లో

## హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో చిరంజీవి భేటీ

హైదరాబాద్: ప్రముఖ సినీనటుడు చిరంజీవి.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ సీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 14న తెలంగాణ బంద్ నిర్వహిస్తాం: ఎంపీ ఆర్.కృష్ణయ్య



2లో

# దిగుమతులపై ఆధారపడొద్దు.. ఆ పంట సాగును పెంచండి: మోదీ

## భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలి.

కేవలం వరి, గోధుమ పంటలపైనే కాకుండా, ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును పెంచాలని రైతులకు సూచించారు.

ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి.

పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు.

కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వం పదేళ్లలో రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు.

దేశం 'వికసిత్ భారత్' వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.



మిగతాది 2లో

## 16న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, బీసీ రిజర్వేషన్ల అంశంపై ఇందులో చర్చించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సందిగ్ధం ఏర్పడిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

## ఢిల్లీకి చేరిన భాజపా అభ్యర్థి ఎంపిక ప్రక్రియ



హైదరాబాద్: భాజపా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ దిల్లీకి చేరింది. అభ్యర్థిని ఖరారు చేసేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు దిల్లీకి చేరుకున్నారు. పార్టీ జాతీయ ముఖ్య నేతలు సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్‌తో ఆయన భేటీ కానున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ ఖరారు చేసిన ముగ్గురు అభ్యర్థుల జాబితాను రామచందర్‌రావు జాతీయ నాయకత్వానికి అందించనున్నారు. పార్లమెంటరీ పార్టీ బోర్డులో చర్చ అనంతరం భాజపా అభ్యర్థిని ప్రకటించనుంది.

# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

# 42

శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం

## పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్



బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. పేజి 2లో ▶

## కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారినా..

హనుమకొండ: దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల



కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిగతాది 2లో

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

2లో



## సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, పేజి 2లో ▶

## అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మోసం..

## నిందితుడి అరెస్టు



2లో

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో టీషర్టుల ఉత్పత్తిపై కేటీఆర్ హర్షం



2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబరు 12 2025

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో టీషర్టుల ఉత్పత్తిపై కేటీఆర్ హర్షం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉత్పత్తిపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2023లో కాకతీయ టెక్స్టైల్ పార్కులో ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 11 యంగ్ వన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు భూమిపూజ చేశామన్నారు. అన్ని యూనిట్లు ప్రారంభమైతే.. వరంగల్ ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని వివరించారు. 'వ్యవసాయం నుంచి ఫ్యాషన్' నినాదంతో టెక్స్టైల్ పార్కును స్థాపించినట్లు కేటీఆర్ చెప్పారు.

## ఈ నెల 14న తెలంగాణ బంద్ నిర్వహిస్తాం: ఎంపీ ఆర్.కృష్ణయ్య

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 14న తెలంగాణ బంద్ నిర్వహిస్తామని ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతివ్వాలని కోరారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి బంద్‌కు భాజపా మద్దతు కోరామని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని కృష్ణయ్య తెలిపారు.

## మోదీని ట్రంప్ సన్నిహితుడిగా భావిస్తారు - అమెరికా రాయబారి



భారత్‌తో బంధాన్ని అమెరికా ఎంతో విలువైనదిగా భావిస్తుందని ఆ దేశ రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆరు రోజుల భారత పర్యటనలో ఉన్న ఆయన ప్రధాని మోదీ తో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత వంటి ద్వైపాక్షిక అంశాలతోపాటు కీలక ఖనిజాల ప్రాముఖ్యతపైనా చర్చించామని చెప్పారు. విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశాంగ కార్యదర్శి మిస్రీతోనూ వరుస సమావేశాలు నిర్వహించానని అన్నారు. ఇక ప్రధాని మోదీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అత్యంత సన్నిహితుడిగా భావిస్తారని అమెరికా రాయబారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ, ట్రంప్‌లతో కూడిన ఓ ఫొటోను ప్రధానికి బహూకరించారు.

ఈ భేటీపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్నారు. గోర్ హయాంలో భారత్-అమెరికాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ అమెరికా సంబంధాల్లో ఇటీవల ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీల ఫోన్ సంభాషణలతో ఇవి పునరుద్ధరణ దిశగా కొనసాగుతున్నాయి.

## మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలి: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: మన సంస్కృతిలో మహిళలకు ప్రత్యేక స్థానముందని, మన దేశంలో స్త్రీలకు అత్యున్నత విలువలున్నాయని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. మన దేశంలో మాతృస్వామ్య వ్యవస్థ వర్ధిల్లుతోందని, మహిళలకు ఆది నుంచీ పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళను దుర్గాదేవిగా భావిస్తానని చెప్పారు. ఐక్యరాజ్యసమితి పూర్వ సహాయక సెక్రటరీ జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన ' ఆమె సూర్యుడ్ని కబళించింది' పుస్తకాన్ని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పవన్ ఆవిష్కరించారు. మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలని పవన్ అన్నారు.

తాను భారతీయ ఆలోచనా విధానం నుంచి వచ్చిన వాడినని, లెఫ్టిస్ట్, రైటిస్ట్ అనేది కాకుండా సమతుల్యత ముఖ్యమని చెప్పారు. "ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకంలో మాలతి క్యారెక్టర్ చదివా. భారతీయ స్వాతంత్ర్యం, ఆనాటి పరిస్థితి, సంప్రదాయాలు పుస్తకంలో కనిపిస్తాయి. మనదేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి. పార్టీ పరంగానూ మహిళలకు గుర్తింపునిస్తూ.. జనసేన మహిళా విభాగానికి ఝాన్సీ వీరమహిళగా పేరు పెట్టాం" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బనకచర్ల జీవోలు: మహేశ్‌కుమార్ గౌడ్

నిజామాబాద్: బనకచర్ల విషయంలో మాజీ మంత్రి హరీశ్ రావు చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బనకచర్ల జీవోలు వెలువడ్డాయన్నారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానన్నది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో మీడియాతో మహేశ్ కుమార్‌గౌడ్ మాట్లాడారు.

"జగన్‌తో కేసీఆర్ చెట్టాపట్టాలు వేసుకుని విందులు, వినోదాలు చేసుకున్నారు. ప్రజల హక్కుల విషయంలో మాత్రం మౌనం వహించారు. బనకచర్ల విషయంలో ఒక చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదు. బనకచర్లపై మంత్రులు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లతో వివరించే ప్రయత్నం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను కట్టుబడి అమలు చేస్తాం. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో అప్పీల్ చేసే యోచనలో ఉన్నాం.

బీసీ రిజర్వేషన్ల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తాం " అని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

మొదటి పేజీ తరువాయి

మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడుతాడను కున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢిల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ట్గీ÷బైర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷-లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారినా..

మొదటి పేజీ తరువాయి

"కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే.

మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళు న్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలింది" మంత్రి ఉత్తమ్ అన్నారు.

## అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మోసం.. నిందితుడి అరెస్టు




మొదటి పేజీ తరువాయి

నల్గొండ: అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మేర మోసానికి పాల్పడిన నిందితుడిని నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రెండు విలువైన కార్లు, ఆస్తి పత్రాలు, బాధితులకు ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియాకు వెల్లడించారు. పీఏ పల్లి మండలం, వద్దిపట్ల గ్రామానికి చెందిన రమావత్ బాలాజీ 2020లో ఐస్‌క్రీమ్ పార్లర్ వ్యాపారం ప్రారంభిస్తానని చెప్పి.. బంధువుల వద్ద రూ.5 లక్షలు రూ.2ల వడ్డీకి తీసుకున్నాడు. వ్యాపారంలో నష్టపోయి.. రియల్ ఎస్టేట్ వ్యాపారం వైపు అడుగులు వేశాడు. రూ.6 వడ్డీ చొప్పున అదే గ్రామానికి చెందిన వారి దగ్గర నుంచి రూ.15 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. సకాలంలో వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కలిగించాడు. మరికొంత మంది ఏజెంట్లను నియమించుకొని.. చుట్టుపక్కల గిరిజన తండాల్లో అధిక వడ్డీకి అప్పులు తీసుకున్నాడు. ఈ డబ్బుతో బంధువులు, స్నేహితుల పేరిట వ్యవసాయ భూములు, ఇళ్లు, ఖరీదైన కార్లు, బైక్‌లు కొనుగోలు చేసి జల్సాలు చేసేవాడు.

ఇంకా అధిక డబ్బులు వసూలు చేసే ఉద్దేశంతో నెలకు రూ.10 వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి రూ.కోట్లలో డబ్బులు వసూలు చేసి.. వడ్డీ మాత్రమే ఇచ్చి బాధితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుక వడ్డీ ఇచ్చినట్లు రాసి ఇచ్చేవాడు. బ్యాంక్‌లో వచ్చే వడ్డీ కంటే పది రెట్లు ఎక్కువ వడ్డీ ఇవ్వడంతో జనాలు ఆకర్షితులై బాలాజీ నాయక్‌కి అధికమొత్తంలో డబ్బులు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా బాధితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేకపోయే సరికి.. వారంతా అతడిపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో వారి నుంచి తప్పించుకొని పారిపోయాడు. తాజాగా నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు.. రిమాండ్‌కి తరలించారు.

## దిగుమతులపై ఆధారపడొద్దు.. ఆ పంట సాగును పెంచండి: మోదీ

మొదటి పేజీ తరువాయి

దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర




పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల కు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు.

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు.

వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

మొదటి పేజీ తరువాయి

హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు



సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా మందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్ధతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.

## హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో చిరంజీవి భేటీ

మొదటి పేజీ తరువాయి

గతంలో సైబరాబాద్ సీపీగా పనిచేసిన సమయంలో, కరోనా సమయంలో ప్లాస్మా దానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇద్దరూ కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్' చిత్రంలో చిరంజీవి నటిస్తున్నారు. నయనతార కథానాయిక. సంక్రాంతి కానుకగా ఈ మూవీ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'లోనూ నటిస్తున్నారు. వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ సినిమా రానుంది. వీటి తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ హైఓల్టేజ్ యాక్షన్ మూవీలో చిరు సందడి చేయనున్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11**
వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వర్ధమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అనే అంశంపై వ్యాసరచన , వక్తృత్వపు పోటీలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఈ రోజు ఏం చేస్తాము, ఎలా జీవిస్తామో దానిపైనే మన రేపటి జీవితం ఆధారపడి ఉంటుందనీ ,ఇప్పుడు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివితే మన భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది అని తెలిపారు. కళాశాల ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ అమ్మాయిలు ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ, మంచి పనులు చేస్తూ తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన పి.తేజ శ్రీ , సాత్విక,డి.శ్రీజ, తౌసిక్ పాషాకు బహుమతులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్ బి మహేష్ ,ఎన్ శ్రీనివాస్ ఏ సి ఓ బి సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదేళ్లు ప్రజలకు డోఖా చేసి బాకీ కార్డులు పంచుతారా . సుడా చైర్మన్



60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చితే పదేళ్లలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అప్పుల పాలు చేసింది చాలక ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బాకీ కార్డులు పంచుతారా అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకిచ్చిన ఏఏ హామీలు నెరవేర్చలేదో అవన్నీ కార్డులో పొందు పరిచారు.2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంకొక వైపు పొందు పరచి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పదేళ్లు తెలంగాణ ప్రజలను డోఖా చేసినందుకు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలని డోఖా చేసింది చాలక అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు.ప్రజలు బీఆర్ఎస్ నాయకుల నాటకాలను గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల నాయకుల వైఖరి మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.నగరంలోని అన్ని డివిజన్లలో కార్డులు పంపిణీ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,యనమల మంజుల,ఆమెర్,దండి రవీందర్,తంగెళ్ల కిరణ్,ఆస్తాపురం రమేష్,నెల్లి నరేష్,మేరాజ్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,అస్తపురం తిరుమల,జూపాక సుదర్శన్,కీర్తి కుమార్,కొట్టే ప్రభాకర్,మహమ్మద్ భారీ,బషీర్,ఖలీల్, తోట అంజయ్య,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు శ్రీకాంత్ కృష్ణస్వామి పై జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 11**
మహాత్మా గాంధీ పై అనుచిత వాక్యాలు చేస్తూ కించపరిచే విధంగా మాట్లాడినటువంటి సినీ నటుడు శ్రీకాంత్ కృష్ణస్వామి పై పిర్యాదు చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు జాతి పిత మహాత్మా గాంధీ ని గాంధీ జయంతి రోజున దుర్భాషలాడుతూ అసభ్యకరంగా మాట్లాడినటువంటి సినీ నటుడు శ్రీకాంత్ కుమారస్వామి పై హుజురాబాద్ యువజన కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిని నటుడు శ్రీకాంత్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,ఉమ్మడి సందీప్ సింగిరెడ్డి రంజిత్ రెడ్డి వలసని సుమన్ ఉప్పల అమర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పి ఎం కే ఫౌండేషన్



జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు మృతి చెందాడు విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా శనివారం అందించారు

# ఈటల రాజేందర్ విమర్శించే స్థాయి మీకు లేదు మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 11**
హుజురాబాద్ పత్రిక సమావేశంలో మాజీ మంత్రి, ప్రస్తుతం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హుజురాబాద్ పట్టణంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపికి సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ,మేము టిక్కెట్లు ఇస్తామని జవాబు ఇవ్వడం జరిగింది వారు గుర్తు చేశారు. ఈ విషయం పైన జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్ రాజ్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పత్రిక ప్రకటన సందర్భంగా వారు మాట్లాడుతూ. నిన్న పత్రిక సమావేశంలోని అంశాన్ని కొందరు ఈటల రాజేందర్ పైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ పార్టీ టికెట్ పార్టీ అధిష్టానం ఇస్తుందని పత్రికా ముఖంగా సమాధానం చెప్పడం హాస్యస్పదమని వారు ఎద్దేవ చేశారు.ఏ పార్టీకైనా ఆయా రాష్ట్ర అధ్యక్షుల మాత్రమే బీ ఫారాలు ఇస్తారు కానీ అధ్యక్షుని కూడా ఎవరో ఒకరు పేర్లు సూచించాలి అనే విషయాన్ని కొందరు నాయకులు మరిచిపోయారని వారు గుర్తు చేశారు.ఏ రాజకీయ పార్టీ కైనా వ్యక్తులు సమూహాముతో వ్యవస్థ నిర్మాణం,పార్టీ నిర్మాణం జరుగుతుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ అంటే ఒక వ్యక్తి కాదని అందరూ కలిస్తేనే ఒక రాజకీయ పార్టీగా ఏర్పడుతుందని ఈ విషయం అర్థం చేసుకోకపోవడం వారి అవివేకం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఒక వ్యవస్థలో కొంతమందితో నిర్మాణం ఏర్పడితే దానిని రాజకీయ పార్టీ అనరని అది



కేవలం లిమిటెడ్ సంస్థగా మాత్రమే ఉంటుందని వారు గుర్తు చేశారు. రాజకీయ పార్టీ అంటే వ్యక్తులు, వ్యవస్థ తోనే ఏర్పడతాయని వారి సందర్భంగా పేర్కొన్నారు. ఈటల రాజేందర్ నిన్న మాట్లాడిన అంశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని స్పష్టంగా చెప్పినప్పటికీ కూడా ఆ అంశంలో కొందరు నాయకులు ద్వంద అర్థాలు తీస్తూ వక్రబుద్ధితో మాట్లాడడం సభకు కాదని పేర్కొన్నారు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులుగా మాట్లాడే అంశాన్ని కేవలం వ్యక్తిగత మాటలే అని బయట ప్రచారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీలో ఈటల రాజేందర్ కు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం అతని రాజకీయ నాయకత్వాన్ని చూసి అనేక పదవులు కట్టబెడుతుంటే వాటిని జీర్ణించుకోలేక కొందరు వ్యక్తిగత దూషణలు చేయడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పార్టీ అంతర్గత సమస్యలు వచ్చినప్పుడు పార్టీ నాయకత్వం ముందుండి సరి చేయవలసిన బాధ్యత వారు ఉంటుందని వారి సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి పార్టీ రెండు వర్గాలుగా విభజిస్తూ పార్టీని ఎదుగుదల లేకుండా కొందరు చేస్తున్నారని వారి సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో లేదా మండల స్థాయిలో పార్టీ సమన్వయం లోపించినప్పుడు అధిష్టానం చక్కబెట్టవలసింది పోయి హుజురాబాద్ నియోజకవర్గం లో రెండు వర్గాలుగా వేరు చేయడం చాలా బాధాకరమని వారు ఆవేదన చెందారు. ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లోని స్థానిక సంస్థల బిజెపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తారని బిజెపి నాయకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటల రాజేందర్ కు రెండు దశాబ్దాలకు పైగా విడదీయని అనుబంధం ఉందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటన చేస్తున్న సందర్భంలో గ్రామీణ ప్రాంత ప్రజలు, పట్టణ ప్రాంతం జనం ఈటలకు చూసి జేజేలు కొడుతుంటే ఇతర పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందని వారు గుర్తు చేశారు. ఈటల రాజేందర్,బిజెపి పార్టీ నాయకుల నాయకత్వం హుజురాబాద్ నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా ఫిషరీస్ మాజీ చైర్మన్ బోయిన నారాయణ, మహేష్ వెంకటేష్ రామ్ నాయకులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల వేదిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 11**
ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల స్థాయి బాలగోపాల్ 16 వ స్మారక సమావేశపు గోడపత్రికను కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు జమ్మికుంటలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల రంగంలో బాలగోపాల్ మూడు దశాబ్దాల పాటు విశేష కృషి చేసిన విషయం తెలుగు సమాజం ఇంకా మరిచిపోలేదని అన్నారు. బాలగోపాల్ తన ఆలోచన విధానం, కార్యాచరణ ద్వారా మానవ హక్కులు అందరూ తమ ఆర్థిక, సామాజిక, లింగ స్థితిగతులతో సంబంధం లేకుండా అనుభవించే సమాజం కోసం ఆరాటపడ్డారన్నారు. ఈ 12 వ తేదీ ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన




కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే బాల గోపాల్ స్మారక సదస్సుకు హక్కుల అభిమానులందరూ హాజరు కావాలని వారు కోరారు.

**ఈ సదస్సులో**
1. " బస్తర్ ఎవరిది? ఆదివాసీల భవిష్యత్తు కోసం పోరాటం" అనే అంశంపై ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రొఫెసర్ నందిని సుందర్ మాట్లాడుతారు.

2. "ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాళ్లు" అనే అంశంపై యోగేంద్ర యాదవ్
3. " ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( కృత్రిమ మేధ) కాలంలో ప్రజల వ్యక్తిగత గోప్యత హక్కు" పై అపార్ గుప్త
4. " కొత్త తరహా భూ దొంగతనాలు " అనే అంశంపై పి. ఎస్ అజయ్ కుమార్ మాట్లాడతారు.
మధ్యాహ్నం భోజన విరామం ( బోజన సదుపాయం) ఉంటుంది.
గోడపత్రిక ఆవిష్కరణలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు ఈ. చైతన్య, కే సదానందం, ప్రశాంత్, ఏసుబాబు, సమ్మయ్యలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో వరల్డ్ ఎక్స్పో 2025

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో వినూత్నంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ వరల్డ్ ఎక్స్పో 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై , జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ

విద్యార్థులకు ప్రపంచంలోని అన్ని దేశాలలో అమలుపరుస్తున్నటువంటి వివిధ విధానాలు, విద్యా విధానాలు, రాజకీయ పద్ధతులు, బోధనా పద్ధతులు ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, ఆహారపు అలవాట్లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల గురించి చాలా చక్కగా వర్ణించడం జరిగినదని తెలిపారు.

ప్రాంగణంలో వివిధ దేశాలకు సంబంధించినటువంటి వివిధ రకాల వస్తువులతో




చాలా అందంగా అలంకరించారు. భారతదేశం, అమెరికా, రష్యా జపాన్, దుబాయ్, పారిస్, లండన్, చైనా, తదితర దేశాల గురించి ఆలోచింప చేసే విధంగా చెప్పారు.

పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చక్కటి కార్యక్రమాలు రూపొందిస్తున్న యజమాన్యానికి



తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు , భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతనిస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## దామరంచ గ్రామంలో శ్రీ శివ పంచాయతన రహిత ధ్వజ స్తంభ కార్యక్రమంలో పాల్గొన్న

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 11**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కమ్మపల్లి - దామరంచ గ్రామంలో శ్రీ శివపంచాయతన సహిత ధ్వజస్థంభ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికినర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు జన్మ దైవ దేవతల మూర్తులతోని మొదలవుతుందని భగవంతుడు పుట్టించినటువంటి మానవుని తాను మొదటిలోని బ్రహ్మ రాసిన రాత గీత దాటిన ప్రతి మానవుడు మానవ రూపంలోని





అనుభవిస్తాడని ప్రతి ఒక్కరూ దేవత మూర్తులను దైవ దినంగా ప్రార్థించి ప్రతి ఒక్కరూ నిత్యం పూజలను నిర్వహించి ఎటువంటి అరాచకాలకు అక్రమలకు పాటుపడకుండా దేవత మూర్తులను పూజిస్తే సకల సౌభాగ్యాలతో కుటుంబ సభ్యులతో నిత్యం సుఖ సంతోషాలతో ఉంటారని దేవుడు లేనిదే మానవుడు లేడని పుట్టుకతో ఒకరం వస్తాం చావుతో నలుగురుతో తీసుకు వెళ్లి ఒకరిని జీవం లేని దేహాన్ని మట్టిలో కూడ్చి మరల తిరిగి చూడకుండా రావడమే తప్ప మానవజాతి బ్రతికి ఉన్నంతసేపు పుణ్యం చేస్తూ ఇతర వ్యక్తులకు ఎంతో కొంత సహాయం చేస్తే ఆ భగవంతుడి దీవెనలు ఉంటాయని స్వార్థాలను వీడి ప్రేమ ఆప్యాయతలతో అందరూ కలిసిమెలిసి ఉంటూ ఒకరు ఆపదలో ఉంటే వారికి తోషి విధంగా సహాయం చేస్తే ఎంతో పుణ్యం దొరుకుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి దామరంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబరు 12 2025

# బాలాలయంగా భీమేశ్వరాలయం









» లాంఛనంగా ఆర్జిత సేవలు ప్రారంభం
» కోడె మొక్కు చెల్లించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
» ప్రత్యేక పూజలు, స్వామివారి దర్శనం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా అనుబంధాలయమైన భీమేశ్వరాలయాన్ని బాలాలయంగా ఆలయ అధికారులు తీర్చిదిద్దారు. శనివారం రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య ఊరేగింపుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అధికారులు తీసుకువచ్చారు. అనంతరం ప్రభుత్వ విప్ భీమేశ్వరాలయంలో లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభించి, కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి నిత్య కళ్యాణాన్ని అన్నదాన సత్రం మొదటి అంతస్తు పై ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణ లో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని, వేద పండితులు బ్రాహ్మణులు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20 తేదీన రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశామని, 42 కోట్లతో రోడ్డు వెడల్పు 76 కోట్లతో ప్రస్తుతం ఆలయ విస్తరణ చేస్తున్నామని, శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధూశేఖర బారతి అనుమతి సలహాలు సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామని రాజన్న ఆలయంలో పనులు జరుగుతున్న నేపథ్యంలో స్వామి వారికి ఏకాంత సేవలు యధావిధిగా జరుగుతాయని, పార్వతీ పరమేశ్వర ఉత్సవ మూర్తులను క్షేత్రపాలకుడు అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను నేడు రాజన్న భక్తుల మధ్య ఊరేగింపుగా భీమేశ్వర ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించామని, భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఆర్జిత సేవలు కల్పించామని, భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని లోకకళ్యాణం జరగాలని కోరుకుంటున్నాని, వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని, ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న క్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనల సలహాలు తీసుకొని ముందుకు పోతున్నామని, రానున్న మరో వంద సంవత్సరాలు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాంమని,రోడ్డు వెడల్పు లో ప్రభుత్వ అధికారుల సహకారాలు మరువలేమని ఈ నెల19 న శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విదిశేఖర భారతి వేములవాడకు వస్తున్నారని, పలు సలహాలు సూచనలు ఇవ్వనున్నారని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి ఆలయ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

# రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా.

– పి. సుగుణాకర్ రావు




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11**

కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. కరీంనగర్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేల పెద్ద ఎత్తున నిర్వహించామని ఇట్టి కిసాన్ గ్రామీణ మేల తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడినది అని తెలిపారు. ఈసారి కూడా వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట, రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరన్ , నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హెూల్ సేల్ ధరలకే వారు అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించయున్నాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేల ఉంటుందని ఈ తరహా లో తెలంగాణ రాష్ట్రంలో మరేక్కడ వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్ , ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ ను విమర్శిస్తే సహించేది లేదు..



– బిజెపి నాయకుడు రాచపల్లి వెంకటేష్...

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, అక్టోబర్ 11**

జనం కోసం పనిచేసే నాయకుడు ఈటెల రాజేందర్ అని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఉద్యమ నేత ఈటల ను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ అన్నారు. ఈటల రాజేందర్ రియల్ హీరో అని రీల్స్ చేస్తూ జీవించే వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, 25 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన మచ్చలేని నాయకుడు ఈటల రాజేందర్ అని అలాంటి వ్యక్తిని ఓట్లు వేయకుంటే చస్తానని బెదిరించి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని వెంకటేష్ మండిపడ్డారు. ఈటెల రాజేందర్ నియోజకవర్గానికి వస్తే ఎమ్మెల్యే కు వణుకు పుడుతుందని ఈటల కు జనంలో వస్తున్న స్పందన చూస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు కనీసం డిపాజిట్లు కూడా వస్తాయో లేవని వారు భయపడుతున్నారని వెంకటేష్ అన్నారు. జనహృదయ నేతగా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఈటల చేసిన సేవలను ఇప్పటికి నియోజకవర్గ ప్రజలు తలుచుకుంటున్నారని మళ్ళీ ఆయనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈటెల రాజేందర్ లాంటి వ్యక్తిని విమర్శిస్తే నియోజకవర్గంలో ఏ నాయకుడిని తిరగనియ్యమని వెంకటేష్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించే విధంగా ఈటెల రాజేందర్ పనిచేస్తున్నారని ఆయన ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకుంటాడని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనవసరంగా ఈటలను విమర్శిస్తే ఎవరిని వదిలి పెట్టమని ఆయన హెచ్చరించారు.

# హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

▪ భూ వివాదమే హత్యకు కారణం
▪ వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి




**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి వేములవాడ**

వేములవాడ అర్బన్ మండల పరిధిలోని నంది కమాన్ చౌరస్తా ప్రాంతంలో గల నందీశ్వర టౌన్ షిప్ లో గత నెల 19న సిరిసిల్ల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్ హత్య కేసులో ప్రధాన నిందితుడు చిర్రం రవిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. శనివారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చందుర్తి ప్రాంతంలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ స్థాపన కోసం చిర్రం రవి, సిరిగిరి రమేష్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాడని అయితే రమేష్ పెట్రోల్ బంక్ ఇవ్వకుండా, తిరిగి ఆ భూమిని రవికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఇద్దరి మధ్య భూవివాదం తలెత్తిందని, ఈ భూమి తనదేనని చెప్పుకుంటూ రమేష్ దానిని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడని ఈ విషయం తెలుసుకున్న చిర్రం రవి రమేష్ను హతమార్చితేనే భూమి తిరిగి తనకు వస్తుందనే ఉద్దేశంతో తన స్నేహితులు ఏర్దండి వెంకటేష్, వంశీ లతో కలిసి పథకం రచించి, పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో, కారు ఆపి అందులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్పై దాడి చేసి హతమార్చడం జరిగిందని,ఈ కేసులో ఇప్పటికే ఏర్దండి వెంకటేష్,వంశీ లను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని, ప్రధాన నిందితుడు చిర్రం రవిని పట్టుకొని రిమాండ్కు పంపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంట పట్టణ, రూరల్ సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, పట్టణ ఎస్సై రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు. నేరస్తులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్, సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజ్ కుమార్, పాష, గోపాల్ లను అడిషనల్ ఎస్పీ రివార్డుతో అభినందించారు.

# మహిళా కాంగ్రెస్ 29 వ డివిజన్ అధ్యక్షురాలుగా రోళ్ల స్వప్న నియామకం.




**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలను రాజకీయంగా ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తూ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో నూతన నియామకాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి సారథ్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక 29 వ డివిజన్ అధ్యక్షురాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రోళ్ల స్వప్న ని నియమిస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ కరీంనగర్ పట్టణ అధ్యక్షురాలు యెన్నం రజిత రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్బంగా తన నియమానికి సహకరించిన కాంగ్రెస్ పెద్దలందరికి రోళ్ల స్వప్న కృతజ్ఞతలు తెలియజేసారు.

# స్నేక్ క్యాచర్ జగదీష్ ను సన్మానించిన అడిషనల్ ఎస్పీ




**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఇటీవల భారీ కొండచిలువలను పట్టుకొని, ప్రజలకు హాని జరగకుండా తన సాహసాన్ని ప్రదర్శించిన స్నేక్ క్యాచర్ మాదాసు జగదీష్ ను శనివారం వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిన్ రెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లోని కొండచిలువలు వాగులు, కాలువల ద్వారా జనావాసాల్లోకి వచ్చాయని, బైపాస్ రోడ్డు, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయ సమీపంలో కొండచిలువలు తిరుగుతుండటంతో స్థానికులు, భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని, జగదీష్ చాకచక్యం, అనుభవంతో కొండచిలువలను సురక్షితంగా పట్టుకొని ఎవరికి హాని జరగకుండా సుదూర ప్రాంతాలలో వదిలిపెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, పట్టణ ఎస్సై రామ్మోహన్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఉన్నారు.

# పరామర్శ



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని బాలానగర్ లో అనారోగ్యంతో మరణించిన తిరుమల్ రెడ్డి విజయ్ రెడ్డి భౌతిక కాయానికి శనివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, రాయపు రెడ్డి, థామస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి ,యాశ్వంత్ రెడ్డి ,గుడిసె దేవరాజు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

– గత ప్రభుత్వంలో పేదలు ఇండ్ల కొరకు నరకయాతన పడ్డారు.
– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇండ్ల కొరకు ప్రజలు నరకయాతన పడ్డారని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. అనంతరం వారికి నూతనవస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, గ్రామ మాజీ సర్పంచ్ కొక్కుల భారత కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు ఉన్నారు.